భక్తి శ్రద్ధలతో ఛఠ్ పూజలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, నవంబర్ 7: చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం ముందున్న కోనేరులో బుధవారం ఉత్తర భారతి నాగరిక్ సంఘ్ హైదరాబాద్ ఛఠ్ పూజల ఆర్గనైజేషన్ చైర్మన్ ఎన్‌కే సింగ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ్ నాయకులు గోవింద్ రాతి, శ్రవణ్ కుమార్, అమర్‌జిత్ సింగ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీసీ నిత్యానందరావుకు సన్మానం

ఆర్కేపురం, నవంబర్ 7 : పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వీసీగా నియామకమైన వెల్దండ నిత్యానందరావును ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు రానున్న రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, అలంపల్లి విజయ్ కుమార్ ఉన్నారు.

చెట్లు కొట్టేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బడంగ్‌పేట, నవంబర్7: బాలాపూర్‌లో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాదాయ శాఖ భూమిలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను కొట్టేసినట్లు గమనించిన దేవదాయ శాఖ ఈవో మురళీ మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు మీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. చెట్లను కొటేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- డబుల్ బెడ్రూం ఇప్పించేందుకు కృషి చేస్తా
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 7 : హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల గేటు మీద పడి మృతిచెందిన విద్యార్థి అజయ్ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పించేందుకు తన వంతు కృషిచేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్న గోని శ్రీధర్‌గౌడ్, బాధిత కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీఈవో, హయత్‌నగర్ ఎంఈఓతో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబ సభ్యులకు సత్వరమే ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్‌గ్రేషియా చెక్కును మంజూరు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇప్పించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో విద్యార్థి తల్లిదండ్రులు చందు, సరోజ, ముదిరాజ్ కాలనీవాసులు మధు, నాయకులు లక్ష్మణ్, ఇంద్రకరణ్‌రెడ్డి, రాజు, గోపి ఉన్నారు.

తోటి ఉద్యోగికి ఆర్థిక సాయం

బాధితుడికి నగదు అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

హయత్‌నగర్, నవంబర్ 7: ఆర్టీసీ హయత్‌నగర్ డిపో-2లో డ్రైవర్‌గా పనిచేస్తున్న మోహన్ నెల రోజులుగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుండగా సంస్థకు చెందిన తోటి ఉద్యోగులు బాధిత కుటుంబానికి రూ.1.55 లక్షలు నగదును అందజేసినట్లు గురువారం తెలిపారు. తోటి ఉద్యోగులు బాధిత కుటుంబానికి అండగా నిలిచి భరోసానివ్వడం అభినందనీయమని ఆర్టీసీ అధికారులు అన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాస రావు, సహాయ మేనేజర్ రమాదేవి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బాధిత కుటుంబ సభ్యులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. టీఆర్‌సీ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

అంబర్‌పేట: క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి అన్నారు. నారాయణ ఒలింపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో నారాయణ ప్రీ మియర్ లీగ్ స్పోర్ట్స్ మీట్‌ను ఉపేందర్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ గురువారం ప్రారంభించారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గం

అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి బుగ్గరాములు

కందుకూరు, నవంబర్ 7 : టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నట్లు పరిశీలకులు జగనాథ్ శర్మ , కల్పన తెలిపారు. నూతన అధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బుగ్గరాములు, ఉపాధ్యక్షులుగా అమృత, ఈశ్వర్, కార్యదర్శులుగా శేఖర్, సత్యనారాయణ, వెంకటచారి, శ్రీరామ్, శ్రీలత, సద్గుణ, యాదయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నజీర్ ఉస్సేన్, చెన్నయ్య, జిల్లా ప్రతినిధులుగా నర్సింహులు, జంగయ్య, లక్ష్మణ్ నాయక్, బక్యానాయక్, రాజిరెడ్డి, విజయలక్ష్మి, జయపాల్, సాంస్కృతిక కన్వీనర్‌గా మల్లీశ్వరీ, స్కూల్ ఇన్‌చార్జిలుగా శ్రీలత, హేమలతలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బడంగ్‌పేట, నవంబర్7: మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఏఈ నాగిరెడ్డి తెలిపారు. లెనిన్ నగర్ పరిధిలోని ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు, అల్మాస్‌గూడ ఫీడర్ పరిధిలోని అల్మాస్‌గూడ, శివనారాయణ పురం, ఎస్ఎస్ రెడ్డి కాలనీ, సాయి ప్రభు హోమ్స్, మహాలక్ష్మి నగర్, హరిత హోమ్స్, ఆర్వీరెడ్డి కాలనీ, బీఎస్ఆర్ కాలనీ, అల్మాస్‌గూడ పాత గ్రామం, వరలక్ష్మి నగర్, సీతా హోమ్స్ కాలనీల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు వినాయక హిల్స్ , ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3,ఎస్ఆర్ హిల్స్, తిరుమల్ నగర్, స్వేచ్ఛా నివాస్, ఎన్‌వైఆర్ కాలనీ, బృందావన్ కాలనీ, టెలికం కాలనీలలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలన్నారు.

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆనంద్ బిస్కెట్ ఫ్యాక్టరీ ఫీడర్ పరిధిలో ఉదయం 10. 30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ సమత డిగ్రీ కాలేజ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ స్థలాల పరిశీలన

సైదాబాద్, నబంబర్ 7 : సైదాబాద్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలను క్షేత్ర స్థాయిలో గురువారం సైదాబాద్ మండల తహసీల్దార్ జయశ్రీ పరిశీలించినట్లు తెలిపారు. ల్యాండ్ బ్యాంక్‌లో భూములను, స్థలాలను, వివాదస్పద స్థలాల్లో నిర్మిస్తున్న భవనాలను పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన భవనాలను పరిశీలించి, వాటి అనుమతి పత్రాలను అందజేయాలని యజమానులను ఆదేశించామని తెలిపారు. ల్యాండ్ బ్యాంక్‌లోని స్థలాలను పరిశీలించి, వాటిలో ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. సింగరేణికాలనీలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి కొత్తగా బోర్డులను ఏర్పాటు చేశామని, మండల పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

విజయశ్రీకాలనీ నూతన కార్యవర్గం

విజయశ్రీకాలనీ సంక్షేమ సంఘం నూతన సభ్యులు

మన్సూరాబాద్, నవంబర్ 7: మన్సూరాబాద్ డివిజన్ పరిధి విజయశ్రీకాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని గురువారం కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా జొన్నాడ మోహన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సామ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, రాంచందర్, జంగయ్యయాదవ్, ప్రధానకార్యదర్శిగా మార్గం రాజేష్, కోశాధికారిగా మధుసూదన్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జంగయ్య, ఎల్ఎం రెడ్డి, సురేందర్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా రమణారెడ్డి, అరవింద్‌కుమార్, సురేశ్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా అల్వాల్‌రెడ్డి, మనోహర్, శ్రావణ్‌కుమార్, ఈదయ్య, శ్రీనివాస్, యాదిరెడ్డి, లింగస్వామి, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఎన్నికల ప్రక్రియ కమిటీ సభ్యులుగా వ్యవహరించిన నర్సిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, కృష్ణయ్య, బాలరాజు, సత్తిరెడ్డిల పర్యవేక్షణలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తానని తెలిపారు.

సహకార సంఘాల పాత్రపై అవగాహన

మాట్లాడుతున్న సహకార శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న నాయక్

హయత్‌నగర్, నవంబర్ 7: హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం, సామాజిక శాస్త్రాలు, గ్రంథాలయ శాస్త్రం, తెలంగాణ సహకార విద్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సహకార ఉద్యమ ప్రస్థానం, సహకార సంఘాల పాత్ర అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సహకార శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న నాయక్ హాజరై మాట్లాడారు. సహకార సంఘాల పనితీరు, ప్రభుత్వ మద్దతు, వాటి భవిష్యత్‌పై, సహకార సంఘాల ఏర్పాటు, రైతులు, మత్స్య, పాల సహకార ఉత్పత్తిదారులు, చేనేత సహకార సంఘాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ సహకార ఉద్యమ తీరుతెన్నులను వివరించారు. ఈ సదస్సులో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ గీతానాయక్, డాక్టర్ నాగరాజ్, డాక్టర్ యాదగిరి రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ శారదాదేవి పాల్గొన్నారు.

మద్యం తాగిన వాహనదారులకు జరిమాన

కాచిగూడ,నవంబర్ 7: మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు కోర్టు జరిమాన, జైలు శిక్ష విధించింది. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల కాచిగూడ, బర్కత్‌పుర తదితర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 22 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. 17 మందికి రూ.2100 రూపాయల జరిమాన, ఇద్దరికి 2 రోజుల జైలు శిక్ష కోర్టు విధించింది.

రోడ్డు విస్తరణ చేపట్టాలి

జోనల్ కమిషనర్‌కు సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 7: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్ రోడ్డు, వివేకానందనగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో గురువారం జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి పర్యటించి సమస్యలను పరిశీలించారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా బిగ్‌బజార్ నుంచి మన్సూరాబాద్ చౌరస్తా మీదుగా రోడ్డు విస్తరణ చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ కోరారు. ఈ మార్గంలో రోడ్డును ఆక్రమించి ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలు, బోర్డులు, ర్యాంపులను వెంటనే తొలగింపజేయాలని కోరారు. కొత్త కొత్తగా ఏర్పడుతున్న కాలనీలు, అపార్ట్‌మెంట్‌లను వలన జనాభా రోజు రోజుకు పెరిగిపోతుందని.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కార్పొరేటర్ లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న ఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, నవంబర్ 7 : కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీలో రహదారుల నిర్మాణానికి రూ.78లక్షలు మంజూరయ్యాయి. దీంతో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గురువారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కాలనీవాసులు పనులను పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ, నవంబర్ 7: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు గల ఫ్యాషన్ డిజైనింగ్ పీజీ, డిప్లామా, ఫ్యాషన్, టెక్నాలజీ కోర్సులకు యువతులు, మహిళల నుంచి 2025 జనవరి బ్యాచ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిఫ్ట్ డైరెక్టర్ కె.రాము యాదవ్ తెలిపారు. గురువారం నిఫ్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ వృత్తి విద్యా కోర్సులకు అధిక డిమాండ్ ఉందని ఈ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగులు పేరుగాంచిన బొటిక్స్ రంగంలో యువతీయువకులకు స్వయం ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. ఆసక్తి గల వారు నంబరులో 90306 10033 సంప్రదించాలన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

సర్వే వివరాలను అడిగి తెలుపుకుంటున్నరంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి

కందుకూరు, నవంబర్ 7 : ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కొత్తూరు, లేమూరు, సరస్వతి గూడ గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు తప్పని సరిగా 75 అంశాలతో కూడిన ఫార్మెట్‌లో వివరాలను పొందుపర్చాలని సూచించారు. ఇంటింటికీ తప్పకుండా వెళ్లాలని తెలిపారు. పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 9 వ తేదీ నుంచి ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించే కార్యక్రమం నేటితో పూర్తి చేయాలని తెలిపారు. సర్వేలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న డేటాను సూపర్ వైజర్లు పరిశీలించాలని కోరారు. సర్వే పక్రియ నెల రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ గీత పాల్గొన్నారు.

గడువులోపు సర్వే పూర్తి చేయాలి..

బడంగ్‌పేట: ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు సర్వే పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా సీపీవో సౌమ్య తెలిపారు. ప్రభుత్వ ఆదేశాను సారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే రెండో రోజు డోర్ స్టిక్కర్ల కార్యక్రమం కొనసాగించారు. అల్మాస్‌గూడ ఏరియాలో ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వేకు సంబంధించి తగిన సూచనలు చేశారు. సర్వేను పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. తప్పులు దొర్లకుండా చూసుకోవాలన్నారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ సరస్వతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి...

ఆర్కేపురం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సరూర్‌నగర్ సర్కిల్ డీసీ సుజాత ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి కుల గణన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు కోరిన సమాచారం పూర్తిస్థాయిలో ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు.

అల్మాస్‌గూడలో సర్వేను పరిశీలిస్తున్న సీపీవో సౌమ్య

వాసవి కాలనీలో సర్వేలో పాల్గొన్న డీసీ సుజాత, ఉపేందర్‌రెడ్డి

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

నాగేశ్వర్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 7 : వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరుకు చెందిన దేవిరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, స్థానికంగా ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో మెస్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా ఈనెల 2న విధులకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పిన నాగేశ్వర్‌రెడ్డి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు నాగేశ్వర్‌రెడ్డి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. కుమారుడు రామిరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీడీఎల్ కాలనీలో..

సునీత

హయత్‌నగర్‌లోని భాగ్యలత బీడీఎల్ కాలనీకి చెందిన పసులది సునీత ఇంట్లో నుంచి బయటికి వెళ్లి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా దొరక లేదు. భర్త ప్రసాద్‌రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 7: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర అన్ని కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 14వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. రూ.500 అపరాధ రుసుముతో 18వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

డివిజన్‌ను అభివృద్ధి చేస్తా

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్

కాచిగూడ, నవంబర్ 7: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని నింబోలిఅడ్డా తదితర బస్తీల్లో గురువారం పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని నీటి సమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, కనీస సదుపాయాలను కల్పించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, ఆర్.సంతోశ్, భీం రాజ్, సూలం రవి యాదవ్, శ్రీను, పండిత్ తదితరులు పాల్గొన్నారు.

పలు రైళ్లల్లో దొంగతనాలు

కాచిగూడ, నవంబర్ 7: స్పెషల్ రైల్లో ప్రయాణికురాలి నగదు, సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి ప్రాంతానికి చెందిన నరేశ్‌గిగోలే భార్య శోభగిగోలే(39) మల్లాపూర్ స్పెషల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా.. మార్గమధ్య ఉమ్రీ రైల్వేస్టేషన్‌లో బ్యాగును దొంగిలించారు. అందులో రూ.25వేలు, ఖరీదైన సెల్‌ఫోన్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

మన్మాడ్ రైల్లో....

మన్మాడ్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి చెందిన సచిన్ భార్య అంబిక సచిన్‌గె రోడిమన్మాడ్ రైల్లో కాచిగూడకు వస్తుండగా.. మార్గమధ్య బాసరలో బ్యాగు చూసుకునేసరికి 5 గ్రాముల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. గురువారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసును నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, Mrs. Jayshree J. Mota, this notice is hereby given to the general public that my client is the owner of the property being Flat bearing No. 102 bearing MCH No. 16-2-67 & 68/102 (PTIN No. 1041627486), building known as 'LALITHA RESIDENCY' with a plinth area of 1268 Sft., including common areas and 80 Sft., for car parking, together with an undivided share of land admeasuring 54.60 Sq.yds. out of the total land 436.95 Sq.yds. in the Premises bearing Municipal No. 16-2-67 & 68, Situated at Akber Bagh, Malakpet, Hyderabad, Telangana State, havingacquired the same vide Registered Sale Deed bearing Doc.No. 3174 of 2016, Dated 27-05-2016, executed by Ms. Y.Rajitha.

It is informed to the general public that my client, has Lost/misplaced the Original Link Document of the property i.e., Registered Gift Settlement Deed bearing Doc.No. 961 of 2009, Dated 25-02-2009 in favour of Ms. Y.Rajitha and the same is not available in original with my client